# BASIC BIBLE COURSE

by Ira Y. Rice Jr

## క్రైస్తవులు పాతనిబంధనను బట్టి పాలించబడరు - 2

## Chtistions are not Governed by the Old Testament-2

## 5వ పాఠము

**పరిచయము: క్రైస్తవులు పాతనిబంధన చొప్పున పాలింపబడరు అను అంశమును గత పాఠములో చదువుచు అనేక సంగతులు నేర్చుకొంటిమి :**

1. పాతగుడ్డకు క్రొత్త గుడ్డను ఎవరు మాసికవేయరు. పాత తిత్తులలో క్రొత్త ద్రాక్షారసమును ఎవరు పోయరు అని యేసు బోధించెను (లూకా 5:36-39).
2. క్రైస్తవులు ధర్మశాస్త్రము యెడల మృతులగుటయే గాక దాని నుండి విమోచింపబడిరి (రోమా 7:1-7). ఏ ధర్మశాస్త్రము? అశింపవద్దని ఆజ్ఞాపించిన ధర్మశాస్త్రము (రోమా 7:7).
3. మొదటి ధర్మశాస్త్రము దేవుని వ్రేలితో రాతిపై వ్రాయబడినను, క్రైస్తవులు రాతిమీద గాని, సిరాతో గాని వ్రాయబడక దేవుని ఆత్మచేత హృదయమను పలకల మీద వ్రాయబడిరి (2 కొరింథీ 3).
4. రాతి పలకల మీద చెక్కబడిన ధర్మశాస్త్రము మహిమగల దాయెను. అయితే ఆ మహిమ గలది తగ్గిపోయెను. ఎత్తివేయబడెను అని పౌలు చెప్పెను.
5. మహిమ గల పాతనిబంధనను తగ్గిపోగా అత్యధిక మహిమ గల క్రొత్త నిబంధన నిలిచియున్నది. క్రైస్తవులు దానికి పరిచారకులు.
6. గలతీ 4-6 అధ్యాయములలో ధర్మశాస్త్రము క్రిందనున్న వారిని క్రీస్తు విమోచించెనని తెలిసికొంటిమి.
7. సీనాయి కొండమీద ఇయ్యబడిన ధర్మశాస్త్రము అబ్రాహాము యొక్క దాసితో పోల్చబడినది అయితే దాసిని దాని కుమారుని వెళ్లగొట్టుమని గలతీ 4:30 చెప్పుచున్నది.
8. క్రైస్తవులు స్వతంత్రురాలి (క్రొత్తనిబంధన) కుమారులే గాని దాసి యొక్క (పాతనిబంధన) కుమారులు కారు.
9. విధిరూపకమైన ఆజ్ఞలు గల మధ్యగోడ పడగొట్టబడెను, ఎత్తివేయబడెనని కొలస్స 2అధ్యాయము చెప్పుచున్నది.
10. విధిరూపమైన ఆజ్ఞలు గల ఈ ధర్మశాస్త్రము క్రీస్తు సిలువకు మేకులతో కొట్టివేయబడెను. ఎత్తివేయబడెను మరియు తుడిచివేయబడెనని కొలస్స 2 అధ్యాయము చెప్పుచున్నది.

ఈ పాఠములో క్రైస్తవులు పాతనిబంధనను బట్టి పాలించబడరు అను అంశమును మరికొంత



పరిశోధించి ముగింతము.

**I. హెబ్రీ 6వ అధ్యాయము నుండి 10:9 వరకు :**

1. విశ్వాసము చేత వాగ్దానములను స్వతంత్రించుకొను వారిని గూర్చి లేఖకుడు చెప్పుచున్నాడు (6:12).
   దేవుడు అబ్రాహాముకు వాగ్దానము చేసెను (13వ)
   అబ్రాహాము యొక్క వారసులకు దేవుడు ప్రమాణము చేసి వాగ్దానమును దృఢపరచెను (17వ).
   ఈవాగ్దానము నెరవేర్చుటలో "నిరంతరము మెల్కీసెదెకు క్రమము చొప్పున ప్రధాన యాజకుడైన యేసు" మనకున్నాడు. ఆయన తెరలోపల అనగా పరలోకములోమనకంటె ముందుగా మన పక్షమున ప్రవేశించెను (20వ). మెల్కీసెదెకు, ఆయన యాజకత్వము హెబ్రీ 7:1-10లో వార్ణించబడెను.
2. లేవీ యాజక ధర్మము చొప్పున సంపూర్ణ సిద్ధి కలుగలేదు (7:110).లేవీయులు యాజకులై యుండగా ధర్మశాస్త్రముమియ్యబడెను. అయితే ఈ యాజక ధర్మము సంపూర్ణ సిద్ధి కలుగజేయలేదు.గనుక మెల్కీసెదెకు క్రమము చొప్పున వేరొక యాజకుడు రావలసి వచ్చెను.
3. సరిగదా యాజకులు మార్చబడినందుననగా పాతనిబంధన లేవీ యాజకుల వలన అమలు పర్చబడెను. అది మోషే ద్వారా దేవుని వలన ఇయ్యబడెను. మన ప్రభువైనా యేసుక్రీస్తు యూదా సంతానమందు జన్మించెను (14వ). యూదా గోత్రములోని వాడెవడు బలిపీఠము నొద్ద పరిచర్య చేయుటకు గూర్చి మోషే ఏమియు చెప్పలేదు. గనుక దేవుడు యేసును మనప్రధాన యాజకునిగా చేసి నందును, పదియాజ్ఞల చట్ట ప్రకారము క్రీస్తు ప్రధాన యాజకుడు కాజాలనందును, ఈ యాజకత్వము మార్చబడినందున యాజక ధర్మము సహా మార్చబడెను.
4. ముందియ్యబడిన ఆజ్ఞ నివారణ చేయబడి యున్నది (18వ).
   మూడు కారణములు ఇయ్యబడెను : అది దేనికిని సంపూర్ణ సిద్ధి కలుగ జేయలేదు. అది బలహీనమైనది మరియు నిష్ప్రయోజనమైనది (19వ).
5. ధర్మశాస్త్రము దేనికిని సంపూర్ణసిద్ధి కలుగజేయకుండినను దాని వెంట ప్రవేశపెట్టబడిన శ్రేష్టమైన నిరీక్షణ (క్రొత్తనిబంధన) సంపూర్ణ సిద్ధి కలుగజేసెను (20వ).
6. ఈ శ్రేష్టమైన నిరీక్షణ ద్వారా మనము దేవుని యొద్దకు చేరుచున్నాము (20వ)

**గమనిక :** "శ్రేష్టమైన" అను ఈ పదమును గుర్తించుదము. మోషే ద్వారా దేవుడిచ్చిన ధర్మశాస్త్రము మంచిది కాదనుటలేదు గాని, క్రీస్తు ద్వారా కలిగినది శ్రేష్టమైనది. శ్రేష్టమైనది ఉండగా 'మంచిదానిని' ఎవరైనా ఎందుకు అనుసరించాలి" క్రైస్తవులు పాతనిబంధనను కూడ పాటించాలని కొందరు చాల వాదిస్తారు అయితే పై విశ్లేషణమును బట్టి క్రైస్తవులు శ్రేష్టమైన నిరీక్షణ (క్రొత్తనిబంధన) ద్వారా దేవుని యొద్దకు చేరుదురు గాని పాతనిబంధన ద్వారా కాదని గమనించి యుంటిమి.

7. యేసు ప్రమాణము లేకుండ యాజకుడు కాలేదు యాజకుడు కాలేరు. గనుక మరి శ్రేష్టమైన నిబంధనకు పూటకాపాయెను (22వ).
8. లేవీ యాజకులు మరణము పొందుటచేత ఎల్లప్పుడు ఉండ సాధ్యము కాదు (23వ). యేసు నిరంతరము ఉన్నవాడు గనుక మార్చలేని యాజకత్వము గలవాడు (24వ). యేసే ప్రమాణ

పూర్వకమైన వాక్యము వలన యాజకుడాయెను (28వ). ఈ ప్రమాణ పూర్వకమైన వాక్యము ధర్మశాస్త్రము తరువాత కలిగెను.

9. యేసుక్రీస్తు మన ప్రధాన యాజకుడు (8:1). అందువలన ఆయన నిజమైన గుడారమునకు పరిచారకుడైయున్నాడు (2వ) అది మనుష్యుడు కాక ప్రభువు స్థాపించిన నిజమైన గుడారము. లేవీ యాజకలు పరలోక సంబంధమగు వస్తువుల ఛాయ రూపకమైన గుడారమందు సేవచేసిరి (5వ). క్రీస్తు అయితే మరి శ్రేష్టమైన సేవకత్వము పొంది యున్నాడు (6వ) ఆయన ఎక్కువైన వాగ్దానములను బట్టి నియమింపబడిన మరి యెక్కువైన నిబంధనకు మధ్యవర్తి. ఆ మొదటి (పాత నిబంధన లోపములేనిదైతే రెండవ దానికి అవకాశముండనేరదు (7వ) మొదటి నిబంధన క్రింద యున్న వారిని దేవుడు ఆపేక్షించెను. మరియు ఆయన క్రొత్తనిబంధనయని చెప్పుటచేత మొదటిది పాతదిగా చేసియున్నాడు (13వ).

**గమనిక :** హెబ్రీ లేఖకుడు చాల ఓర్పుతో, జాగ్రత్తగా ఇక్కడి వరకు నడిపించుకొని వచ్చి, "ఏది పాతగిలి ఉడిగిపోవునో అది అదృశ్యమగుటకు సిద్ధముగా నున్నది"యని ప్రకటించెను (8:13), తరువాత పాతనిబంధనలోని అదృశ్యమైన కొన్ని సంగతుల వివరణను అతడిచ్చుచున్నాడు. 9:1-5 వరకు చూతము: పాతనిబంధనలో, సేవా నియమములు లోక సంబంధమైన పరిశుద్ధ స్థలము, ఒర గుడారము. దీపస్థంభము, సముఖను రొట్టెల బల్లయ, రొట్టెలును, రెండవ తెరయ, సువర్ణ ధూపార్తియు, నిబంధనమందసమును, మన్నాగల బంగారు పాత్రయు. అరోను చేతి కర్రయు నిబంధన పలకలును, కెరూబులును, కరుణ పీఠమును, రక్తమును ఉండెను.

ప్రత్యేక గమనిక : పదియాజ్ఞలు ఆ నిబంధన పలకలమీద నుండెనని గమనించుము !

11. ఆ మొదటి గుడారము నిలుచుచుండగా అతి పరిశుద్ధ స్థలములో ప్రవేశించు మార్గము బయలు పరచబడలేదు (8వ).

ఆగుడారము ఆనాటి కాలమునకు ఉపమానముగా ఉన్నది (9వ). బలులు అర్పణలు ఈ గుడారములో అర్పింపబడేవి. అవి మనస్సాక్షి విషయములో ఆరాధకునికి సంపూర్ణ సిద్ధి కలుగజేయలేదు. అవి అన్న పానములతోను, నానా విధములైన ప్రక్షాళనముతోను సంబంధించిన శరీరాచారముల మాత్రమే (10వ). దిద్దుబాటు జరుగుకాలము వరకు అవి విధింపబడెను.

12. అయితే క్రీస్తు మరి ఘనమైనదియు, సంపూర్ణనమైనది గుడారము ద్వారా -ప్రధాన యాజకుడుగా వచ్చెను (11వ)
ఆయన తన స్వరక్తముతో పరిశుద్ధ స్థలములో ప్రవేశించెను (12వ). మొదటి నిబంధనలో గల మేకల యొక్కయు, కోడెల యొక్కయు రక్తము కంటే క్రీస్తు రక్తము ఎంతో శ్రేష్టమైనది (13-14వ).

13. క్రీస్తు క్రొత్తనిబంధనకు మధ్యవర్తియై యున్నాడు (15వ). మొదటి నిబంధన కాలములో జరిగిన అపరాధములు నుండి ఆయన రక్తము విమోచించెను. క్రీస్తు చనిపోయే వరకు క్రొత్తనిబంధన అమలలోనికి రాలేదు (16-17వ).

14. మోషే ద్వారా కలిగిన మొదటి నిబంధన కూడ రక్తముతో ప్రతిష్టింపబడెను (18-22వ). ప్రతియాజ్ఞ ప్రజలకు చెప్పబడిన తరువాత రక్తముతో ప్రతిష్టింపబడెను ఆ నిబంధన మోషే కాదు గాని దేవుడే విధించెను. పరలోకమందున్న వాటిని పోలిన సంగతులు ధర్మశాస్త్రములో యుండెను.



పరలోక సంబంధమైనవి శ్రేష్టమైన బలులకే శుద్ధి చేయబడవలసి యుండెను (23వ). హస్త కృతములైన పరిశుద్ధ స్థలములు నిజమైన వాటి యొక్క రూపకములే (24వ).

15. క్రీస్తు మనకొరకు దేవుని సముఖమునందు కనబడుటకు పరలోకమందే ప్రవేశించెను (24వ). క్రీస్తు తన్నుతాను ఒక్కమారే అర్పించుకొనెను. ధర్మశాస్త్ర ప్రకారమైతే ప్రధాన యాజకుడు సంవత్సరానికొకసారి అర్పించుకొనేవాడు.

16. ధర్మశాస్త్రము రాబోవు మేలులు ఛాయయే (10:1). దాని ప్రకారము ఏటేటా అర్పింపబడు బలులు అర్పించు వానికి సంపూర్ణ సిద్ధి కలుగు జేయులేదు. ఎడ్ల యొక్కయు, మేకల యొక్కయు రక్తము (ధర్మశాస్త్రము) పాపమును తీసివేయుట అసాధ్యము (4వ). ధర్మశాస్త్రము ప్రకారము అర్పింపబడుచున్న బలులు, అర్పణలు దేవుని కిష్టమైనవి కావు (5-8వ). అందువలన ఆ రెండవ దానిని (క్రొత్తనిబంధనను) స్థిరపరచుటకు దేవుడు మొదటి దానిని (పాతనింధనను) కొట్టివేసెను (9వ).

**ముగింపు :** మనము 4వ పాఠములో నేర్చుకొని దానితో కలిసి ఆ పాఠములో దిగువ సంగతులను గమనించితిమి.

1. దేవుడు అబ్రాహామునకు చేసిన ప్రమానము యొక్క వారసులకు (క్రైస్తవులకు) యేసుక్రీస్తు అను ప్రధాన యాజకుడున్నాడు.
2. యేసు యూదా గోత్రములో జన్మించెను.
3. పాతనిబంధన లేవీ యాజకులు వలన అమలు పర్చబడినందునను, యేసు వేరే గోత్రమునుండి వచ్చినందునను ధర్మశాస్త్రము మార్చబడవలసి వచ్చెను.
4. అందువలన ముందియ్యబడిన ఆజ్ఞ నివారణ చేయబడెను.
5. ధర్మశాస్త్రము దేనికిని సంపూర్ణ సిద్ధికలుగజేయలేదు గనుక ఇది సరియే.
6. శ్రేష్టమైన నిరీక్షణ ప్రవేశపెట్టుట వలన సంపూర్ణసిద్ధి కలిగెను.
7. శ్రేష్టమైన నిరీక్షణ ద్వారా క్రైస్తవులు దేవుని యొద్దకు చేరుదురు.
8. ఈ శ్రేష్టమైన నిరీక్షణ క్రీస్తు వలన కలిగెను. ప్రమాణము చేత ఆయన నిరందరము ప్రధాన యాజకుడైనందున ఆయన శ్రేష్టమైన నిబంధనకు పూటకాపాయెను.
9. ఈ ప్రమాణ పూర్వక వాక్యము ధర్మశాస్త్రము తరువాత కలిగెను ,
10. లేవీ యాజకులు ఛాయా రూపకమైన పరిచర్యను గావించిరి, గాని క్రీస్తు పరిచర్య మరి శ్రేష్టమైనది. ఏలయనగా శ్రేష్టమైన వాగ్దానములు గల శ్రేష్టమైన నిబంధనకు ఆయన మధ్యవర్తి.
11. మొదటి నిబంధన లోపము లేనిదైతే, రెండవ దానికి అవకాశముండ నేరదు.
12. రెండవది మొదటి దానివంటిది కాదు.
13. మొదటి నిబంధనలో పదియాజ్ఞలు గల నిబంధన పలకలు కూడ యుండెను.
14. దిద్దుబాటు కాలము వచ్చువరకు యివి కొనసాగెను.
15. అయితే క్రీస్తు ప్రధాన యాజకుని గాను, క్రొత్తనిబంధనకు మధ్యవర్తిగాను ఆయెను. ఆయన క్రొత్తనిబంధనను స్థిరపరచుటకు పాతనిబంధనను ఎత్తివేసెను.

# BASIC BIBLE COURSE

by Ira Y. Rice Jr

## క్రైస్తవులు పాతనిబంధనను బట్టి పాలించబడరు - 2

## Chtistions are not Governed by the Old Testament-2

5వ పాఠము ప్రశ్నాపత్రము

పేరు : .................................. రిఫరెన్సు నెంబరు .........................

అడ్రసు : .................................. మార్కులు : ................................

.................................. Pin : ......................................

1. పాతనిబంధన అమలులో యుండగా ఏ గోత్రయువారు యాజకులుగా నుండిరి ?
2. యేసు ఆ గోత్రములో జన్మించెనా ?
3. యేసు వేరే గోత్రమునుండి యాజకునిగా చేయబడితే యాజక ధర్మము సహా మార్చబడవలసి వచ్చెనా ?
4. ముందియ్యబడిన ఆజ్ఞ యేమి చేయబడెను ? (హెబ్రీ 7:18).
5. ధర్మశాస్త్రము ఏ మూడు కారణము వలన నివారణ చేయబడెను ?
6. పాతనిబంధన దేనికైనను సంపూర్ణ సిద్ధి కలుగజేసెనా ?



7. యేది సంపూర్ణ సిద్ధి కలుగజేసెను ?
8. దేని ద్వారా క్రైస్తవులు దేవుని యొద్దకు చేరుదురు ?
9. యేసు శ్రేష్టమైన నిబంధనకు పూటాకాపాయోనా ?
10. యేసు యొక్క యాజకత్వము ఏటేటా మార్చబడునా? లేకనిరంతరముండునా ?
11. ప్రమాణ వాక్యము ధర్మశాస్త్రము తరువాత కలిగెనా ?
12. లేవీ యాజకుల కంటె క్రీస్తు పరిచర్య మరింత శ్రేష్టమైనదా ?
13. మొదటి నిబంధనలోపము లేనిదైతే రెండవ దానికి అవకాశముండునా ?
14. క్రొత్తనిబంధన చేయుదునని దేవుడు వాగ్దానము చేసెనా ?
15. క్రొత్తనిబంధన పాతనిబంధన వంటిదా ?
16. క్రొత్తనిబంధనను యని చెప్పుటచేత మొదటిది పాతగిలిపోయెనా ?
17. పాతనిబంధనఅదృశ్యమాయెనా ? (హెబ్రీ 8:13).
18. మొదటి నిబంధనలో పలవలుండెనా? వాటిపై పది యాజ్ఞలుండెనా ?
19. పదియాజ్ఞలు పాతనిబంధనలో భాగము ?
20. క్రైస్తవులు పాతనిబంధనను బట్టి పాలించబడవలెనా ?